# అంగన్‌వాడి కార్యకర్తకి ఉండాల్సిన ప్రధానమైన నైపుణ్యాలు

## పరిచయం

- అంగన్‌వాడి కార్యకర్తకి అవసరమైన ప్రధానమైన నైపుణ్యాల్ని ఆరు సెట్లగా వర్గీకరించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే నేర్చుకోగలిగే సాధారణమైన నైపుణ్యాలు ఇవి, వేలాది ప్రాణాల్ని కాపాడగలుగును.
- ఈ ఆరు సెట్ల నైపుణ్యాలు ఈ కింద ఇవ్వబడ్డాయి.

### 1. నాయకత్వం

- నాయకుడు అనే వ్యక్తి గ్రూపుని ముందుకు తీసుకువెళ్తాడు మరియు గ్రూపులో తక్కిన సభ్యులు ఒక జట్టుగా ఏర్పడతారు.
- కొన్నిసార్లు నాయకులు జన్మిస్తారు మరియు కొన్నిసార్లు వారు తయారవుతారు.
- ఒక పని చేసే గ్రూపు లక్ష్యాన్ని సాధించటానికి ప్రజల నమ్మకాలు, ప్రవర్తనలు మరియు చర్యలు ప్రభావితం చేసే ఒక నిరంతర ప్రక్రియ నాయకత్వం.
- నాయకులు
  - ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉంటారు, అనగా తమలో తమకి ఒక రకమైన నమ్మకం మరియు విశ్వాసం.
  - ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండి, జట్టు కూడా అదే విధంగా భావించేలా సహాయపడతారు మరియు ప్రతీ ఒక్కరు పని చేసేలా మరియు వారిని ప్రేరేపిస్తూ ముందుకు కొనసాగుతారు.
  - చక్కటి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంఘిక నైపుణ్యాలు, సక్రమమైన ప్రాధాన్యతలు, సాంకేతిక సామర్థ్యతని మరియు ప్రాథమిక భావనల పరిజ్ఞానాన్ని మరియు సృజనాత్మకంగా ఆలోచించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు,
  - ఉత్సాహంగా, నిజాయితీగా, ఆశాభావంతో, వ్యక్తిగత భావాలకు ప్రభావితం చెందకుండా లేదా వాస్తవాలకు ప్రాతినిధ్యంవహించటంలో ప్రత్యామ్నాయాలకు ప్రభావితం చెందకుండా ఉంటారు.



### 2. కమ్యూనికేషన్ నైపుణ్యాలు

- కమ్యూనికేట్ చేసే సమయంలో, కమ్యూనిటీతో మాట్లాడేటప్పుడు కులం మరియు తరగతి ఆధారంగా ఎన్నడూ విచక్షణ చూపించరు.
- గౌరవం మరియు మర్యాదలతో వారితో మాట్లాడతారు.
- ప్రజలు పంచుకుని, ఉపయోగించే అవకాశం ఇస్తారు. ఖాళీ పాత్రల మాదిరిగా వాళ్లని పరిగణించవద్దు.
- వేగంగా ప్రతిస్పందించవద్దు. వినండి, అంచనా వేయండి, విశ్లేషించండి మరియు తదుపరి ప్రతిస్పందించండి.
- ఎన్నడూ కూడా సమాచారాన్ని సాధారణీకరణం చేయవద్దు. మీరు ఏదైతే కోరుకుంటున్నారో దానికి చాలా ప్రత్యేకంగా ఉండండి లేదా వారి నుంచి ఏదైతే కోరుకోవటం లేదో, మీరు ఏదైతే మారాలని కోరుకుంటున్నారో మరియు ఏదైతే కొనసాగాలని కోరుకుంటున్నారో చెప్పండి.
- వివరణాత్మకమైన సమాచారం కోసం కమ్యూనికేషన్ స్కిల్ ఫ్లైయర్ చూడండి.

**3. నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలు**

నిర్ణాయాలు తీసుకోవటానికి ప్రాథమిక చర్యలు అవసరం, వాటని అనుసరించాల్సిన అవసరం ఉంది:

- **సమస్యని నిర్వచించండి:** పరిస్థితిని జాగ్రత్తగా చూడండి మరియు అసలు సమస్యని కనుక్కోవటానికి అన్ని కోణాల నుంచి పరీక్షించండి.
- **సమాచారాన్ని సేకరించండి:** కావల్సిన సమాచారాన్నంతటిని సేకరించండి, సక్రమమైన అధికారి నుంచి సలహా కోరండి మరియు కమ్యూనిటీని నిమగ్నం చేయండి.
- **ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించండి:** కమ్యూనిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయండి మరియు సమస్య గురించి సమాచారాన్ని సేకరించటానికి మీరు ఎవరితోనైతే పని చేసారో ఆ ప్రజలతో పరిస్థితిని చర్చించండి.
- లభ్యమయ్యే వివిధ ప్రత్యామ్నాయాల నుంచి **ఒక ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోండి.**
- నిర్ణయాన్ని ఒక ఏక్షన్‌గా మార్చండి.

ఒక ప్రభావవంతమైన నిర్ణయం

- గ్రూపు సభ్యుల మధ్య ఎటువంటి విచారకరమైన భావాన్ని వదలవద్దు.
- వాస్తవంగా మారాలి.
- జీవించగలగాలి.
- నిర్ణయాన్ని అమలుచేయటానికి సభ్యుల్ని కావల్సినంత నిమగ్నం చేయాలి.

**4. సంప్రదింపుల నైపుణ్యాలు**

విజయవంతమైన సంప్రదింపుల చర్యలు.

- **ఇతర వ్యక్తుల ఆలోచనా విధానం గురించి అడగండి:** సంప్రదింపుల పరిస్థితిలో, ఇతర వ్యక్తుల విచారాలు మరియు అవసరాలు తెలుసుకోవటానికి ప్రశ్నల్ని ఉపయోగించండి. అలాంటి ప్రశ్నలకు కొన్ని ఉదాహరణలు: దీనిపై మీరు నా నుంచి ఏమిటి అవసరం?
- **మీ అవసరాలు చెప్పండి:** మీకు కావల్సిన దాన్ని చెప్పటం మాత్రమే ప్రధానం కాదు మరియు మీకు ఎందుకు అవసరమో చెప్పటం కూడా ప్రధానమే.
- **ముందుగా ఆప్షన్స్‌ని తయారు చేసుకోండి.**
- **వాదించవద్దు:** దేనితోనైనా మీరు అంగీకరించకపోతే మీరు మీ అనంగీకారాన్ని మృదువుగా, నొక్కి చెప్పండి.
- ప్రత్యర్థి ఓడిపోయినట్లుగా, అల్పంగా భావించేలా ఎన్నడూ చేయవద్దు.
- అపరిమితమైన సహనాన్ని కలిగి ఉండండి.



**5. సమన్వయం నైపుణ్యాలు**

- ఏడబ్ల్యూడబ్ల్యూగా మీరు ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు కమ్యూనిటీ మధ్య ఒక లింకు.
- కాబట్టి, వివిధ భాగస్వాములతో మరియు కమ్యూనిటీతో క్రమబద్ధంగా సమన్వయం చేయాలని మీ నుంచి ఆశిస్తారు.
- అత్యధిక ఫలితాన్ని పొందటానికి ఉమ్మడిగా ఆరోగ్యం మరియు పోషకాహార కార్యకలాపాలు ప్రణాళిక చేయండి.
- గ్రామ స్థాయిలో స్నేహ షివర్‌ని ప్రణాళిక చేయండి మరియు విహెచ్‌ఎన్‌డిని నిర్వహించండి.
- సమన్వయ ప్రక్రియలో, ప్రతీ సభ్యుడు ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. ఒక ఏడబ్ల్యూడబ్ల్యూగా సంబంధించిన భాగస్వామ్యులందరితో మీరు సంబంధాన్ని కలిగి ఉండటానికి మరియు ప్రగతి గురించి వారికి తెలిసేలా చేయటానికి మీరు హామీవహించాలి.
- ఏదైనా సమావేశం/కార్యకలాపాన్ని నిర్వహించటంలో ఇతరుల సహాయం తీసుకోవటానికి ఎన్నడూ వెనుకాడవద్దు.

**6. సాంఘిక సమీకరణ నైపుణ్యాలు**

- మహిళా గ్రూపు సమావేశాలు మరియు వి.హెచ్.ఎస్.ఎన్.సి. సమావేశాలు నిర్వహించటం.
- గ్రామ ఆరోగ్య ప్రణాళికలు చేయటంలో సహాయపడటం.
- అట్టడుగు మరియు హానికి గురయ్యే ప్రజలు ఆరోగ్యం మరియు పోషకాహార సేవలు పొందేలా హామీవహించటం.